# సిరి

తెలుగు డిజిటల్ దినపత్రిక

...People Voice | www.siridaily.com

ఆదివారం, నవంబర్ 23, 2025 | సంపుటి-1 సంచిక-340 పేజీలు- 10

The Largest Readers Local Digital Daily


## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- మహిళా నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటు
- జిల్లాలో 1,27,000 కుటుంబాలకు ఉచిత కరెంటు
- మెదక్ ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి
- పంట నష్టం కింద ఎకరానికి 25 వేలు ఇవ్వాలి : ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

5






# గుల్లవుతున్న హల్దీ వాగు!

## కొనసాగుతున్న అక్రమ ఇసుక దందా

### అవినీతి రహిత జిల్లా ఉత్తమాటేనా?

- 24/7 ఇసుక టిప్పర్ల హల్‌చల్
- అభివృద్ధి పనుల ముసుగులో అక్రమ దందా
- కళ్లు మూసుకుంటున్న జిల్లా యంత్రాంగం
- జోరుగా కాసుల దందా
- మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వ్యాపారం
- భారీ స్థాయిలో అధికారులకు ముడుపులు
- మంత్రులు పర్యటించినా పట్టించుకోని వైనం
- రూ.కోట్లలో చేతులు మారుతున్న వ్యాపారం



ప్రజాపాలన ప్రభుత్వంలో ఇసుక వ్యాపారం కాసులు కురిపిస్తున్నది. దీంతో అక్రమంగా తరలించేందుకు వ్యాపారులు వివిధ మార్గాలను అన్వేషిస్తున్నారు. కొందరు అభివృద్ధి పనుల పేరుతో.. మరికొందరు ఇందిరమ్మ ఇండ్లకంటూ.. యథేచ్ఛగా తరలిస్తున్నారు. వాహనాలకు రక్షణగా పైలెట్లుగా వెళ్తూ.. ఎవరూ అడ్డుపడకుండా గమ్యం చేర్చుతారు. ఎవరైనా అడ్డొస్తే తమను ఆదుకునే నేతలకు సమాచారం చేరవేస్తారు.. వారు ఎంట్రీ ఇచ్చి అధికార పలుకుబడితో కథ ముగిస్తారు. ఇలా అక్రమ ఇసుక వ్యాపారం సాగుతుండడంతో నిత్యం 'మూడు పువ్వులు.. ఆరు కాయలు'గా విరాజిల్లుతున్నది. అయినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లాలో మంత్రి పర్యటన కొనసాగుతుండగానే యథేచ్ఛగా టిప్పర్లలో ఇసుక రవాణా చేయడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ నుండి మొదలుకొని ప్రతి ఒక్కరు ఉపన్యాసాలు ఇస్తున్నారు తప్ప ఆచరణలో మాత్రం వెనుకడుగు వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

(నిఘా విభాగం-సిరిన్యూస్)

3

## కదిలిన యంత్రాంగం

### సిరి కథనానికి స్పందన

అందోల్ నవంబర్ 22 (సిరిన్యూస్) : ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పెద్ద చెరువు కట్టపై ఎండిపోతున్న పచ్చని గడ్డికి నీరు పట్టి గడ్డి పెరగడానికి గడ్డి మందు మున్సిపల్ సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్ కొట్టించారు. సిరి కథనానికి మున్సిపల్ కమిషనర్ రవీందర్ కీ స్పందించాడని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్త పరుస్తున్నారు .



## డీసీసీ అధ్యక్షుల ఎంపిక ఖరారు!

- మెదక్ జిల్లా అధ్యక్షుడుగా ఆంజనేయులుగౌడ్
- సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలిగా ఆంక్షారెడ్డి
- సిద్దిపేటలో ఊహించని పరిణామం
- పెండింగ్‌లో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి ఎంపిక

2



ఆంజనేయులుగౌడ్



ఆంక్షారెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల ఎంపికను అధిష్ఠానం ఖరారు చేసింది. సిద్దిపేట, మెదక్ జిల్లాల డీసీసీ అధ్యక్షులను ఎంపిక చేసిన అధిష్ఠానం సంగారెడ్డి జిల్లా ఎంపిక పెండింగ్ పెట్టింది. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా శివన్నగారి ఆంజనేయులు గౌడ్ ను నియమిస్తున్నట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ నియామక పత్రం విడుదల చేశారు. అదేవిధంగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా ఆంక్షారెడ్డిని అధిష్ఠానం ఖరారు చేసింది.

- మెదక్/సిద్దిపేట, (సిరిన్యూస్)

# డీసీసీ అధ్యక్షుల ఎంపిక ఖరారు!

- మెదక్ జిల్లా అధ్యక్షుడుగా ఆంజనేయులుగౌడ్
- సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలిగా ఆంక్షారెడ్డి
- సిద్దిపేటలో ఊహించని పరిణామం
- పెండింగ్‌లో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి ఎంపిక

**మెదక్ / సిద్దిపేట, నవంబర్ 22(సిరిన్యూస్):** ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల ఎంపికను అధిష్టానం ఖరారు చేసింది. సిద్దిపేట, మెదక్ జిల్లాల డీసీసీ అధ్యక్షులను ఎంపిక చేసిన అధిష్టానం సంగారెడ్డి జిల్లా ఎంపిక పెండింగ్ పెట్టింది. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా శివన్నగారి ఆంజనేయులు గౌడ్ ను నియమిస్తున్నట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ నియామక పత్రం విడుదల చేశారు.గతంలో డీసీసీ అధ్యక్షులు గా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు గాను మరోసారి అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.నాపై నమ్మకం ఉంచి నా నియామకానికి కృషి చేసిన జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, ఆర్జీపిఆర్ఎస్ ఛైర్మెన్ సునిల్ పన్‌వార్,ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ సీనియర్



నాయకులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

### సిద్ది పేట డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా ఆంక్షారెడ్డిని అధిష్టానం ఖరారు చేసింది. గజ్వేల్



మాజీ ఎమ్మెల్యే, మాజీ డిసిసి అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి కూతురు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూముకుంట ఆంక్షారెడ్డి తనదైన శైలిలో పార్టీని పార్టీ సేవలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ఎంతో శ్రమించారు. ఎంతోమంది రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి నాయకులు డిసిసి అధ్యక్ష పదవికి పోటీలో ఉండగా, ఎవరు ఊహించని రీతిలో ఆంక్షారెడ్డిని అధిష్టానం అధ్యక్షురాలుగా నియమించడం పార్టీకి తండ్రి తూముకుంట నర్సారెడ్డి చేసిన సేవలతో పాటు, యువజన కాంగ్రెస్ ద్వారా ఆంక్షారెడ్డి చేసిన సేవలకు గుర్తింపు ఇచ్చినట్లుగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. సీనియర్ నాయకులు ఎంతో మంది పోటీలో ఉన్నా జాతీయస్థాయిలో నర్సారెడ్డికి పార్టీలో ఉన్న పలుకుబడిని, గుర్తింపును ఆంక్షారెడ్డి నియామకంతో ఏ స్థాయిలో ఉందో మరోసారి వెల్లడించినట్లు అయింది. గ్రామస్థాయి నుండి నర్సారెడ్డి జిల్లా స్థాయి వరకు పార్టీకి విశేష సేవలు అందించడంతోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందు నిలబడడం, ఆయన కూతురు ఆంక్షారెడ్డి కూడా అదే బాటలో కొనసాగుతుండడం డిసిసి అధ్యక్షురాలిగా ఆంక్షారెడ్డి నియామకానికి బలం చేకూర్చింది. అలాగే రాష్ట్రంలో రాహుల్ గాంధీ నిర్వహించిన జోడో యాత్రతో పాటు, తానే స్వయంగా గ్రామ గ్రామానికి పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల గురించి పల్లె పల్లెకు ప్రచారం చేశారు. కాగా సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలిగా ఎంపికైన సందర్భంగా ఆంక్షారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి అధిష్టానం ఎంపిక చేయడం ఎంతో సంతోషాన్ని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. తన తండ్రి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, మాజీ డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి బాటలోనే కొనసాగుతూ మరింత గొప్పగా కాంగ్రెస్ పార్టీకి, కార్యకర్తలకు, ప్రజలకు సేవలందిస్తానని తెలిపారు.
తన నియామకానికి కారణమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ సమస్యలు తీవ్రం

- బడంపేట–ఏటిగడ్డ రోడ్డుపై కిందికి వేలాడుతున్న కరెంట్ తీగల
- రైతుల్లో భయం వ్యాప్తి

**హత్నూర, నవంబర్ 22,(సిరి న్యూస్)** హత్నూర మండలం నవాబుపేట గ్రామం బడంపేట-మల్లేశం ఏటిగడ్డ రోడ్డుపై కరెంటు సరఫరా లైన్లు తీవ్ర ప్రమాదాన్ని మిగులుస్తున్నాయి. గ్రామస్థుల ప్రకారం, గత కొన్ని రోజులుగా విద్యుత్ తీగలు పొలాల లోపలికి పూర్తిగా కిందికి వాలిపోయి ఉండటంతో బర్రెలకు, ఎద్దులకు, గ్రామ ప్రజలకు ప్రాణహాని ఏర్పడే పరిస్థితి నెలకొంది. రైతులు ఇది సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసినా సమస్య పరిష్కార దిశగా ఎలాంటి చర్యలు చూడలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఇప్పుడు వస్తాం, రేపు వస్తాం, లైన్మెన్ పంపిస్తాం" అనే మాటలతోనే ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ అధికారులు విషయం నుండి తప్పించుకుంటున్నారని రైతులు పేర్కొన్నారు.

### తీగలు నేలను తాకేంత స్థాయిలో వాలిపోవడం వల్ల ప్రమాదం:

పొలాల్లో రోజూ జరిగే వ్యవసాయ పనుల సమయంలో కరెంటు తీగలు జంతువులకు తగిలే ప్రమాదం అధికంగా ఉంది. ఇప్పటికే కొన్ని చోట్ల బర్రెలు తీగలకు గాయాలు కావడంతో రైతులు తీవ్ర భయాందోళనలో ఉన్నారు.పిల్లలు,వృద్ధులు,రైతులు ఈ మార్గంలో తరచూ సంచరించడం వల్ల మరింత అప్రమత్తత అవసరమని గ్రామస్థులు అంటున్నారు.

### ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదు:

గ్రామ పెద్దలు, రైతు సంఘ నాయకులు పలుమార్లు విద్యుత్ శాఖకు ఫోన్ ద్వారా మరియు ప్రత్యక్షంగా సమస్యను తెలియజేసినా అధికారులు "వస్తాం" అని చెప్పి పలుమార్లు మాట తప్పారని గ్రామస్థుల ఆరోపణ. సమస్య చిన్నదిగా భావించి నిర్లక్ష్యం వహించడం వల్ల ఏ క్షణంలోనైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

### రైతుల డిమాండ్ — వెంటనే మరమ్మతులు చేయండి

తీగలను వెంటనే ఎత్తి సురక్షిత ఎత్తుకు కట్టడం, అవసరమైతే కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు విద్యుత్ శాఖను కోరుతున్నారు. ఇప్పటికే ప్రమాదం అంచున ఉన్న లైన్‌ను ఇకనైనా సీరియస్‌గా తీసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.







# గుల్లవుతున్న హల్దీ వాగు!

## కొనసాగుతున్న అక్రమ ఇసుక దందా

- అవినీతి రహిత జిల్లా ఉత్తమాటేనా ?
- 24/7 ఇసుక టిప్పర్ల హల్‌చల్
- అభివృద్ధి పనుల ముసుగులో అక్రమ దందా
- కళ్లు మూసుకుంటున్న జిల్లా యంత్రాంగం
- జోరుగా కాసుల దందా
- మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వ్యాపారం
- భారీ స్థాయిలో అధికారులకు ముడుపులు
- మంత్రులు పర్యటించినా పట్టించుకోని వైనం
- రూ.కోట్లలో చేతులు మారుతున్న వ్యాపారం





(నిఘా విభాగం - సిరిన్యూస్) మెదక్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్ల ముసుగులో దందా ఊపందుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తోడవ్వడంతో అక్రమార్కులు ఈ వ్యా పారానికి తెరలేపారు. ఒకటి కాదు.. రెండు కాదు దాదాపు 60-70 టిప్పర్లలో అనుమతుల ముసుగేసుకుని 24 గంటల పాటు హల్దీ వాగు నుంచి ఇసుకకు తోడుకుంటూ హల్ చల్ చేస్తున్నాయి. ఓ పార్టీకి చెందిన కొందరు నేతలు ఈ దందాలో సూత్రదారులుగా ఉన్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సిన అధికారులు అసలు పట్టించుకోవడం లేదనే విమర్శలు మూటగట్టుకుంటున్నారు. ఈ అక్రమ దందాతో సామాన్యు డికి ఏదైనా మేలు జరుగుతుందా? అంటే అదీ లేదు. పత్రికల్లో కథనాలు తీవ్రస్థాయిలో వస్తున్నా సంబంధిత జిల్లా అధికారులు, శాఖాధికారులు పట్టింపులేనట్లుగా వ్యవహరించడం శోచనీయం. శనివారం జిల్లాలో రాష్ట్ర మంత్రి పర్యటన కొనసాగినా అటు అధికార పార్టీ నాయకులు అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి చర్యలకు పూనుకోక పోవడం గమనార్హం.

### మామూళ్ళ మత్తులో అధికారులు..

జోరుగా ఇసుక దందా సాగుతున్నా.. సంబంధిత శాఖాధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పెద్దన్న పాత్ర పోషించే పోలీసులకు ఇసుక ట్రాక్టర్లు కనిపించకపోవడం వింతేనని పట్టణ వాసులు నొసళ్లు విరుస్తున్నారు. సామాన్యుడు ఎవరైనా పొరపాటున ఇసుకను తీసుకువస్తే.. డేగల్లా వాలే రక్షక భటులకు ఎందుకో ఇసుక టిప్పర్ల ర్యాలీ కనిపించడం లేదన్నది శేష ప్రశ్న. జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలని జిల్లా కలెక్టర్ ప్రకటిస్తున్నా జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న హల్దీ వాగు నుండి భారీ స్థాయిలో ఇసుక అక్రమ దందా కొనసాగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు జిల్లా పోలీసులు సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడం వెనుక అసలు రహస్య ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కానిస్టేబుల్ నుండి మొదలుకొని ఉన్నతాధికారుల వరకు అక్రమ ఇసుకాసురులు భారీ ఎత్తున చేతులు తడుపుతుండడం వల్లనే ఈ దందా యథేచ్ఛగా కొనసాగుతుందనే ఆరోపణలు ఉన్నాయి.



### పర్యావరణ విధ్వంసం...

హల్దీ వాగులో ఇసుకను నిరంతరం తోడడం వలన పర్యావరణం, గ్రామీణ జీవనం, వ్యవసాయం, ముఖ్యంగా భూగర్భజలాలు పడిపోవడం.నీటి చేరిక తగ్గిపోవడంతో భూగర్భ జలస్థాయి వేగంగా పడిపోతుంది. గ్రామాల్లో బోర్లు ఎండిపోవడం వంటి సమస్యలు వాటిల్లుతాయి. వ్యవసాయానికి నష్టం, బోర్లు ఎండిపోయి నీటి కొరత వల్ల పంటల ఉత్పత్తి తగ్గిపోతుంది. రైతులు తీవ్రంగా నష్టపోతారు. వాగు లోతు, గోతులు ఏర్పడటం ద్వారా ప్రవాహం మారుతుందని, వరదల తీవ్రత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాలుష్యం, నేల సారం తగ్గిపోవడం వాగు, నదుల్లో కాలుష్యం పెరగడం వలన భూమి సారాన్ని తగ్గిస్తుంది.అత్యధికంగా ఇసుకను తరలించే అక్రమ దందా స్థానిక ప్రజలకు, ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగిస్తుంది. ఇసుక తవ్వకాల వల్ల విధ్వంసాలు ఏర్పడతాయి. తద్వారా ప్రజలకు ఆర్థిక నష్టం కలుగుతుంది. నిరంతరంగా పట్టుబడే అక్రమ మైనింగ్‌పై ప్రభుత్వ చర్యలు, ప్రజాభిప్రాయం ద్వారా నియంత్రణ, ఇసుకకు ప్రత్యామ్నాయ వనరులు ప్రయోగించడం, పర్యావరణ పునరుద్ధరణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వాస్తవంగా వాగుల్లో ఇసుకను తోడడాన్ని నియంత్రించకపోతే భవిష్యత్తులో పర్యావరణం విధ్వంసం కలిగి హల్దీ వాగు పరివాహక ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందని. నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# జీరో ఆక్సిడెంట్ జోన్ గా తీర్చిదిద్దాలి

- రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలి
- చేగుంట వడియారం రైల్వే మార్గాన్ని జీరో యాక్సిడెంట్ జోన్ గా తయారు చేయాలి
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు



**మెదక్, నవంబర్ 22(సిరిన్యూస్)** చేగుంట వడియారం రైల్వే గేటు వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజల ప్రాణ భద్రతను కాపాడటం, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం అత్యవసరమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో రైల్వే, ఫారెస్ట్, ఆర్&బీ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రస్తుతం రైల్వే పనులు పెండింగ్ లో ఉండడం వల్ల ప్రతి సారి వందలాది వాహనాలు రెండు వైపులా నిలిచిపోవడంతో అంబులెన్స్లు, అత్యవసర సేవల వాహనాలు తీవ్ర అంతరాయం ఎదుర్కొంటున్నాయన్నారు రద్దీ సమయంలో పాదచారులు ట్రెక్కులు దాటే పరిస్థితి ఏర్పడి పెద్దా ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. రోడ్డురైలు కలిసే స్థాయిలను తగ్గించేందుకు రైల్వే ఓవర్ బ్రిడ్జ్లు, అండర్ బ్రిడ్జ్లు నిర్మించడం ప్రమాదాల నివారణకు ప్రధాన చర్యలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు. తక్షణం కాంట్రాక్టర్, సంబంధిత శాఖల ఇంజనీర్లు సమన్వయంతో రోబి పనులు పూర్తిచేసి, సర్వీస్ రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్, సిగ్నలింగ్ వంటి అనుబంధ సదుపాయాలను కూడా సమగ్రంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైల్వే శాఖ, ఆర్ అండ్ బీ శాఖ, ఇతర శాఖల అధికారులందరూ సమన్వయంతో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులను వేగవంతం చేయాలని, రాబోయే రోజుల్లో ఈ మార్గంలో "జీరో యాక్సిడెంట్ జోన్" లక్ష్యంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేసి ప్రజల రవాణా సౌకర్యార్థం అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, వివిధ శాఖల అధికారులందరు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాకు అరుదైన గౌరవం

## రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ కన్వీనర్‌గా మహేందర్ రెడ్డి

**మెదక్, నవంబర్ 22(సిరిన్యూస్)** మెదక్ జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునికి జాతీయ స్థాయిలో చోటు లభిం చింది. మెదక్ పట్టణానికి చెందిన అంకమ్మగారి మహేందర్ రెడ్డి సేవలను గుర్తిస్తూ రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ కన్వీనర్ గా నియమించడం జరిగింది.ఈ మేరకు శనివారం ఏఐసిసి జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నేతగా మహేందర్ రెడ్డి కి మంచి పేరు ఉండడం తో జాతీయ స్థాయిలో చోటు కల్పించారు. గతంలో యువజన కాంగ్రెస్ పార్లమెంట్ సెక్రెటరీగా,మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా, ఆర్జిపిఆ ర్ఎస్ స్టేట్ ఆఫీస్ బేరర్ గా,పని చేసి క్రమశిక్షణ గల కార్యకర్తగా ఏఐసిసి దృష్టిలో పడ్డారు. ఈ బాధ్యతను నాపై ఉంచిన జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ ఆర్జీపిఆర్ఎస్ ఛైర్మెన్ సునిల్ పన్‌వార్,ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నట్రాజన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయిలో పంచాయతీ రాజ్ సంఘటన్ బలోపేతం, గ్రామీణాభివృద్ధి, మరియు స్థానిక సంస్థల గెలుపు కోసం శాయశక్తుల పనిచేస్తానన్నారు.ఈ అవకాశం దక్కడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా నన్నారు. నాయకత్వం నాపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా ప్రజలకు మరింత సేవ చేసే దిశగా కృషి చేస్తానని తెలిపారు.



Phone (O) : 011-23019320
011-23019080
E-mail : kcvenugopal.org@gmail.com
kcvoffice@gmail.com
Website : www.inc.in

ALL INDIA CONGRESS COMMITTEE

K.C. VENUGOPAL, M.P.
General Secretary

24, AKBAR ROAD,
NEW DELHI-110 011

National Conveners
1. Shri Rajesh Sheokand
2. Shri Aenkannagari Mahendhar Reddy
3. Shri J. Kalimuthu
4. Mohd. Chand
5. Shri Pratap Kumar Pradhan
6. Shri Rajesh Kashipaka
7. Smt. Sushma Verma
8. Shri S. VijayaKrishna
9. Shri Dashrath Singh Meena
10. Smt. Urmila Dhayal
11. Shri Sujit Sarkhel
12. Dr. Amit Kumar Jha
13. Ms. Ashika Kujur
14. Smt. Rajinder Kaur
15. Km. Renuka Gandhi
16. Smt. Seema Bagri

National Training Team
1. Sh. Braj Bhushan Pande
2. Sh. Jitendra Kasana
3. Sh. Dinesh Sharma
4. Dr. Narinder Singh Sandhu
5. Dr. Vijender Narwal
6. Sh. Radhey Shyam Gomla
7. Sh. B. Susheel Kumar
8. Smt. Cynthia Stephen
9. Sh. Vikas Budania
10. Sh. Prashant Patha







# ఇన్‌స్పైర్ మానక్ అవార్డ్స్ రాష్ట్ర స్థాయికి విద్యార్థిని ఎంపిక

- అవార్డు గ్రహీత 10వ తరగతి విద్యార్థిని మనిషా సిర్వి శ్రీ వివేకానంద హైస్కూల్
- 2024-2025లో రాష్ట్ర స్థాయి రౌండ్‌కు ఎంపికైన మనిషా సిర్వి

గుమ్మడిదల రూరల్, నవంబర్ 22 ( సిరి న్యూస్ ) శ్రీ వివేకానంద హై స్కూల్ లో సృజనాత్మకత మరియు శాస్త్రీయ దృక్పథం ప్రదర్శిస్తూనారు గుమ్మడిదల మండలంలోని శ్రీ వివేకానంద హై స్కూల్ లో 10వ తరగతి విద్యార్థిని మనిషా సిర్వి ప్రతిష్టాత్మక ఇన్‌స్పైర్ మానక్ అవార్డ్స్ 2024-2025 రాష్ట్ర స్థాయి రౌండ్‌కు ఎంపికయ్యింది. ఈ జాతీయ స్థాయి కార్యక్రమం యువ ఇన్నోవేటర్లను నిజ జీవిత సమస్యలను గుర్తించి వాటికి ప్రాక్టికల్ పరిష్కారాలు రూపొందించడానికి ప్రేరేపిస్తుంది. మనిషా సృష్టించిన వినూత్న ఆలోచన వృద్ధుల కోసం బరువైన వస్తువులను శారీరక ఒత్తిడి లేకుండా ఎత్తుకునే సులభమైన యాంత్రిక పద్ధతి దాని ప్రాముఖ్యత సరళత సామాజిక ప్రభావం కారణంగా విస్తృతంగా ప్రశంసించబడింది. ఈ ప్రాజెక్ట్ వృద్ధుల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేకమైనది వారికి స్వతంత్రత మరియు భద్రతను అందిస్తుంది. ఆమె డిజైన్ కేవలం శాస్త్రీయ నైపుణ్యాన్ని మాత్రమే కాకుండా వృద్ధుల అవసరాల పట్ల సున్నితత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుంది మనిషా విజయాన్ని గుర్తిస్తూ స్కూల్ మేనేజ్మెంట్ గర్వం వ్యక్తం చేసింది. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఆమెను అభినందించారు ఆమె కృషి ప్రతిబను మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను ప్రశంసించారు. అలాగే ఆమెకు రాష్ట్ర స్థాయి మరియు అంతర్జాతీయ స్థాయిలో విజయవంతంగా కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు.



# యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే సిగాచి ప్రమాదం

## నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్

**పటాన్ చెరు నవంబర్ 22, (సిరి న్యూస్):** యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే సిగాచి లో ప్రమాదం జరిగిందనీ నవ భారత్ నిర్మాణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ తెలిపారు. తాను ఆర్ టీ ఐ యాక్ట్ ద్వారా సేకరించిన సమాచారం సిద్దిపేట శాసనసభ్యులు, మాజి మంత్రి హరిష్ రావును కలిసి నవ భారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ సిగాచి కంపెనీకి చెందిన సమచారాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ మాట్లడుతూ 54 మంది మృతి కి సిగాచి యాజమాన్యం అధికారుల నిర్లక్షమే కారణమని తెలిపారు. గత ఏడు సంవత్సరాల సమాచారాన్ని సేకరించిన మెట్టు శ్రీధర్ ప్రతీసారి తనిఖీలు నిర్వహించిన అధికారులు హెచ్చరించి నప్పటికీ కంపెనీ యాజమాన్యం పట్టించుకోలేదని ఆరోపించారు కార్మికుల భద్రతను గాలికొదిలేసి లాభార్జన కోసమే యాజమాన్యం పనిచేసిందని విమర్శించారు. కంపెనీల చట్టం, కారిక చట్టం, ఫైర్ సెఫ్టీ, నిభంధనలను అతిక్రమించి కార్మికులకు కనీస సదుపాయల కల్పనలో యాజమాన్యం విఫలమైందని అన్నారు . కంపెనీ యజమాన్యం పై చర్యలు చర్యలు తీసుకుని భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రధాన ప్రతి పక్ష హోదాలో ప్రభుత్వానికి సూచించాలని హరీష్ రావు ను మెట్టు శ్రీధర్ కోరారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి






- మహిళా నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటు
- జిల్లాలో 1,27,000 కుటుంబాలకు ఉచిత కరెంటు
- ఇందిరమ్మ చీరలు పంపిణీ
- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- కార్మిక, గనుల శాఖ మంత్రి , మెదక్ ఇన్చార్జి వివేక్ వెంకటస్వామి
- పంట నష్టం కింద ఎకరానికి 25 వేలు ఇవ్వాలి : ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**నర్సాపూర్ నవంబర్ 22 ( సిరి న్యూస్)** నర్సాపూర్ పట్టణంలో సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ శనివారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం లో కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి నర్సాపూర్ శాసనసభ్యులు సునితా లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, పాల్గొన్నారు మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికంగా ఎదగాలని సామాజిక శ్రేయస్సు కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో 1,27,000 కుటుంబాలకు ఉచిత కరెంటు ఇచ్చామని లక్ష 26వేల కుటుంబాలకు 500 గ్యాస్ కనెక్షన్లు,900 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని దానికి 57 వేల కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని మెదక్ జిల్లా వ్యాప్తంగా 100 కోట్ల రూపాయల సబ్సిడీని మహిళల బస్ ప్రయాణం ద్వారా ఆర్టీసీకి ఇచ్చామని 21 కోట్ల వడ్డీలేని రుణాల అందించామని,రాష్ట్రంలో సమర్ధవంతంగా 6 గ్యారంటీ అమలు చేశామని ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని, కానీ ఇప్పుడు మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలు పొందుతున్నారు ఆర్థికంగా ఎదిగేందుకు మంచి అవకాశం అని మహిళలు వివిధ వృత్తులు,వ్యాపారాలకు సంబంధించి ప్రావీణ్యం పొందేలా మెదక్ జిల్లాలో త్వరలోనే మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తాం అని అన్నారు మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత వారికి ఉచిత బస్సు ప్రయాణ అమలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారుల చూడాలని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.మహిళా సంఘాల సభ్యులకే కాక తెల్ల రేషన్ కార్డు కలిగి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడ పడుచుకి ఈ చీరలను అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం రాయ రావు చెరువులో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేశారు నర్సాపూర్ నియోజకవర్గలో 108 మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ద్వారా 5668 మంది సభ్యులకు జీవనోపాది పొందుతున్నారు వారి యొక్క జీవన ప్రమాణాలు మెరుగు పడుతూ. మత్స్య కార్మికులు ఆర్థికంగా బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ చెరువులో 93,500 ల వేల చేప పిల్లలను విడుదల చేశారు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చెక్కుల కోసం చాలామంది మహిళలు ఎదురు చూస్తున్నారని,ప్రతి నెల మంత్రి నియోజకవర్గంలో వచ్చి ఇస్తే ఇంకా సంతోషంగా ఉంటుందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం వర్షానికి తడిసిపోయి ధాన్యం నల్లగా మారిందని మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు తొందరగా రైతుల ఖాతాలో జమ చేయాలని అన్నారు సన్న వడ్ల బోనస్ ఇవ్వాలని, కొంతమంది రైస్ మిల్లర్లు కలిసిన ధాన్యమును కొనుగోలు చేయడం లేదని పంట నష్టం కింద ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని, నర్సాపూర్ నియోజకవర్గానికి సాగు జలాల కోసం సింగూరు నీరు అందించాలని, గ్రామాల్లో తండాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మతులు చేయించాలని కోరారు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మహిళా సంఘాల తీసుకున్న రుణాలను బ్యాంకులకు సకాలంలో చెల్లించిన ఆయా గ్రూపులకు బ్యాంకుల ద్వారా లక్షల వరకు కూడా వడ్డీ లేని రుణాలు ఇస్తుందని. ఈ రుణాలతో ఆయా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగడం సంతోషకరమన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పగించడంతో ఆర్థికంగా ఎదిగే అవకాశం కలిగిందన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించడం, గ్యాస్ సబ్సిడీ, ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుంది. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో జిల్లాలో వీటి నిర్మాణం వేగవంతం చేశాము . పూరి గుడిసె లేని గ్రామాలు ఉండాలని లక్ష్యంగా ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ లు, ఆర్డీవో మహిపాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, సీఈఓ ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,వివిధ మండల తహసీల్దార్లు, ప్రజా ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.









# హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు అన్నదానం



- ఆలయాల్లో చందన అలంకరణ, పంచామృత అభిషేకం
- భక్తి మార్గంతో మనసు ప్రశాంతత
- భగవత్ కార్యాం లో భాగస్వాములు కావాలి
- దేశాయిపేట మెట్టు రాములు శర్మ

**కౌడిపల్లి నవంబర్ 22 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దూల్ పెట్ ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు, తిరుపతిరావు, లింబాద్రి రావు కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు ,గ్రామస్తులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు





# వెంకటాపూర్ బ్రాహ్మణపల్లిలో డీసీసీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి

**తూప్రాన్ నవంబర్ 22 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధి లోని పదవ వార్డు వెంకటాపూర్ బ్రాహ్మణపల్లి లో శనివారం రాత్రి నూతనంగా ఎన్నికైన డిసిసి అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి పర్యటించినరు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు వెంకటాపూర్ బ్రాహ్మణపల్లి లో ఆమె మాట్లాడుతూ మహిళా అంటే ఇంటికి పరిమితం కాకుండా ఇంటి పని వంట పని చేసుకుంటూ బతికే మహిళలకు ఆడపిల్లలకు నేను చెప్పేది ఒకటే తన కాళ్ళ మీద తను నిలబడే విధంగా మార్చుకోవాలి తనకు తనే ధైర్యంగా నిలవాలి ఎవరి మీద ఆధారపడకుండా తనంతట తాను బతికే విధంగా ఉండాలని మహిళలకు ఆమె ఈ సందర్భంగా స్ఫూర్తిని ధైర్యాన్ని ఇచ్చారు వెంకటాపూర్ గ్రామంలో మహిళలు సంఘాల నాయకులు ఆమెను శాలువాతో సన్మానించారు సీనియర్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆంక్ష రెడ్డి పార్టీ కోసం తను ఎంతో కష్టపడ్డదని ఎన్నో ఉద్యమాలు పోలీస్ కేసులు అరెస్టులు కు భయపడకుండా ముందుకెళ్లారు పార్టీ కోసం కష్టపడ్డారని పార్టీ కోసం చేసిన సేవను కాంగ్రెస్ పార్టీ గుర్తించి డిసిసి అధ్యక్ష పదవి ఇచ్చారని చెప్పుకొచ్చారు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రవీందర్ రాజు గోవర్ధన్ రెడ్డి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యం

- ప్రధాన ఆచార్యులు లక్ష్మీనారాయణ



**పెద్ద శంకరంపేట్. నవంబర్ 22 సిరి న్యూస్) :**పర్యావరణ పరిరక్షణ కోసం పెద్ద శంకరంపేట శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ప్రధాన ఆచార్యులు లక్ష్మీనారాయణ, ఆచార్య బృందం అవగాహన కల్పించారు.శనివారం పేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో విద్యార్థులు పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయా తరగతులకు చెందిన విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కోసం కాగితపు పేపర్లతో సంచీలను తయారు చేశారు.పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టవలసిన పలు అంశాలపై విద్యార్థులు చార్టులపై సందేశాత్మకంగా వివరించారు. పాఠశాలలో ఉన్న మొక్కల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు ను తొలగించడంతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో ఆచార్య బృందం జైహింద్ రెడ్డి. శ్రీనివాస్. మాతాజీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థుల సృజనాత్మకత వెలికితీత

- సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలతోనే విద్యార్థులలో నైపుణ్యం
- మండల విద్యాధికారి తారా సింగ్




**నర్సాపూర్ నవంబర్ 22 (సిరి న్యూస్) :** నర్సాపూర్ పట్టణంలో అక్షర పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు ఈ సైన్సు ఫెయిర్ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన నమూనాలను ప్రదర్శించడం జరిగింది ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి తారా సింగ్ హాజరై విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించి వారి దగ్గరికి వెళ్లి విద్యార్థులు చేసినటువంటి నమూనాలను పరిశీలించి నమూనాల ప్రత్యేకతను అడిగి తెలుసుకున్నారు వారు మాట్లాడుతూ ఈ సాంకేతిక యుగంలో విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ సృజనాత్మక శక్తిని పెంచుతుందని విద్యార్థులు ఇలాంటి సైన్స్ పేర్లలో పాల్గొనడం వల్ల భవిష్యత్తులో మంచి శాస్త్రవేతలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. సైన్సు ఫెయిర్ నిర్వహించిన పాఠశాల యాజమాన్యంను ఉపాధ్యాయులను విద్యార్థుల ను విద్యాధికారి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అశోక్ కుమార్ ప్రధానోపాధ్యాయులు స్రవంతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..







# సామాజిక శ్రేయస్సుకే సంక్షేమ పథకాల అమలు

- శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ (సిరిన్యూస్) :** నర్సాపూర్ పట్టణంలో సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం చిలిపిచేడ్ మండలానికి చెందిన వారికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం లో కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మహిళల ఆర్థికంగా ఎదగాలని సామాజిక శ్రేయస్సు కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మహిళ సంఘాల సభ్యులకు అందజేస్తున్న వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చిలిపిచేడ్ మండలంలో పలు గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి,



షాది ముబారక్ చెక్కులను సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదగా అందజేయడం జరిగింది. చిలిపిచేడ్ మండలంలో పలు గ్రామాలకు చెందిన వారు లబ్దిదారులు 51 మందికి అందజేసిన చెక్కుల రూపాయలు 5,916,000 విలువైన చెక్కులను అందజేశారు.





## బట్టి జగపతిని పరామర్శించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు





**మెదక్ ప్రతినిధి:నవంబర్23(సిరి న్యూస్) :**మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ బట్టి జగపతికి హైదరాబాదులోని అపోలో ఆసుపత్రిలో కాలికి శస్త్ర చికిత్స జరిగింది. ఈ సందర్భంగా శనివారం అపోలో ఆసుపత్రిలో బట్టిజగపతిని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి లు పరామర్శించారు.బట్టి జగపతి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని తెలిపారు. అనంతరం డాక్టర్ తో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.వీరి వెంట మెదక్ పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల.ఆంజనేయులు, శంకరంపేట మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి.రాజు,జగపతి కుటుంబ సభ్యులు సతీమణి లలిత కుమారుడు బట్టి.ఉదయ్, తదితరులు ఉన్నారు.

# పోలీస్ పెరేడ్

**తూప్రాన్ నవంబర్ 22 సిరి న్యూస్) :** తూప్రాన్ పోలీసులు శనివారం రోజు సర్కిల్ పరిధిలోని తూప్రాన్ మనోహరాబాద్ శివంపేట్ వెల్దుర్తి పోలీస్ స్టేషన్ ల కు సంబంధించిన ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది పెరేడ్ కార్యక్రమం నిర్వహించారు పెరేడ్ కార్యక్రమం సందర్భంగా తూప్రాన్ సిఐ రంగాకృష్ణ మాట్లాడుతూ సిబ్బందికి సంబంధించిన పలు అంశాల మీద పోలీస్ వ్యవస్థ ప్రజల రక్షణ కోసమే పనిచేస్తుందని అసాంఘిక కార్యక్రమాలు నివారించడంలో పోలీస్ ముందుండాలని అక్రమ ఇసుక రవాణా ఫిల్టర ఇసుక తయారీ రాత్రి వేళలో దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు క్షుణ్ణంగా పరిశీలిస్తూ అనుమానితులను గుర్తించి వెంటనే పట్టుకునే ప్రయత్నం చేయాలని దొంగతనాలను నివారించాలని అక్రమ రవాణాను అడ్డుకోవాలని గంజాయి పేకాట చిత్తు బొత్తు పైసలాట ఆడే వారిని ఎప్పటికప్పుడు నివారించేలా చర్యలు తీసుకోవాలి అని సీఐ రంగా కృష్ణ.తెలిపారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్ఐ శివానందం మనోహరాబాద్ ఎస్ ఐ సుభాష్ గౌడ్ శివంపేట్ ఎస్ ఐ మధుకర్ రెడ్డి వెల్దుర్తి ఎస్ఐ రాజు తూప్రాన్ ఎస్ఐ 2 యాదగిరి మాణిక్ ప్రభు జ్యోతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..









# సామూహిక వందేమాతర గీతాలపన

**సదాశివపేట. నవంబర్ 22 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలో ఉత్సవ కమిటీ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక వందేమాతర గీత ఆలాపన గాంధీ చౌక్ దగ్గర జరిగింది. అనంతరం బసవేశ్వర మందిరము సమావేశ మంటపము లో నష ముక్త్ భారత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనిల్ మహేందర్కర్, విశిష్ట అతిథిగా స్థానిక సీఐ వెంకటేశం ముఖ్య వక్తగా అంజి రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి యువత దురలవాట్ల బారిన పడకుండా ఏ విధంగా నడుచుకోవాలి అనే దాని మీద సమావేశంలో పాల్గొన్న పట్టణంలోని వివిధ పాఠశాలల కళాశాలల విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ముఖ్యఅతిథి అనిల్ మాట్లాడుతూ గతంలో కంటే టెక్నాలజీ ఇప్పుడు చాలా అప్డేట్ గా ఉంది అని, దానిని తమకు అవసరమైన రీతిలో వాడుకుంటూ అనవసరమైన దాన్ని వదిలేస్తూ ముందుకు సాగాలని సూచించడం జరిగింది. పట్టణ సీఐ వెంకటేశం మాట్లాడుతూ నేటి యువత సోషల్ మీడియా కి బానిస అయ్యి రకరకాల సైబర్ క్రైమ్ లకు బలి అవుతున్నారు అని, వాటి వల్ల వచ్చే అనర్థాలు, వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మైనర్లు అయిన విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని వారికి సూచించడం జరిగింది. తెలిసి తెలియక సోషల్ మీడియాలో వివిధ ప్లాట్ ఫామ్ ల వల్ల ఏ విధంగా నష్టపోతున్నారు. అనే దాని పైన సవివరంగా ఆయన విద్యార్థులకు చెప్పడం జరిగింది. ముఖ్య వక్తయినా అంజి రెడ్డి నేటి సమాజంలో యువత జాగ్రత్తగా మెదులుకోవాలని, తమ గురువులు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, రాబోవు కాలంలో తమ ఏ విధంగా ఉండాలనేది విద్యార్థి దశలో ఇప్పుడే నిర్ణయించుకొని తదనుగుణంగా ప్రణాళిక రూపదిద్దుకొని దానికనుగుణంగా చదువు పైన శ్రద్ధ చూపాలని తెలపడం జరిగింది. భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ ఛాంపియన్ గా నిలిచిన సందర్భంగా మరియు బాక్సింగ్లో మన తెలంగాణ మహిళా బాక్సర్ నిక్కత్ జమీర్ ప్రపంచ ఛాంపియన్షిప్ లో బంగారు పతకం సాధించిన సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లందరూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు పట్టణంలోని వివిధ సంఘాల ప్రజలకు వివిధ పాఠశాలల కళాశాలల విద్యార్థులకు అధ్యాకులకు పవన్ గౌడ్ ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ సంఘాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొనడం జరిగింది.




# ఎల్లమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవం



- చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఆహ్వానించిన నల్లవల్లి గ్రామస్తులు
- నల్లవల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవం

**గుమ్మడిదల రూరల్, నవంబర్ 22 (సిరి న్యూస్) :**గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం సంప్రదాయంగా నిర్వహించే ఈ మహోత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఏర్పరుస్తాయని వారు తెలిపారు.. నవంబర్ 24న గంగకు పోవుట, 25న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమానికి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీఎల్లమ్మ తల్లి కల్యాణం గ్రామానికి శాంతి ఐశ్వర్యాలు చేకూరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నప్రసాదం స్వీకరించాలని నిర్వాకులు తెలిపారు.

# చెరుకు ట్రాక్టర్ క్రింద పడి మహిళ మృతి

**ఝరాసంగం (మొగుడంపల్లి) నవంబర్ 22 సిరి న్యూస్ :** మొగుడంపల్లి మండల పరిధిలోని ధనశ్రీ గ్రామంలో చెరుకు తీయడం పనిలో దురదృష్టకర ఘటన చోటుచేసుకుంది. చెరుకు లోడింగ్ పనిలో ఉన్న సమయంలో ట్రాక్టర్ వెనక్కి తీసే క్రమంలో అప్రమత్తం లేక పోవడంతో రైతు మహిళ మంగలి లక్ష్మి ట్రాక్టర్ చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శుక్రవారం మధ్యాహ్నం సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం చెరుకు తీయడం, లోడింగ్ పనులకు వచ్చిన ఆ మహిళ ట్రాక్టర్ కు ప్రమాదకరంగా దగ్గరగా ఉండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే గ్రామస్తులు అక్కడికి చేరుకుని ట్రాక్టర్‌ను ఆపినప్పటికీ అప్పటికే మహిళ తీవ్ర గాయాలతో మృతి చెందింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ మార్చరికి తరలించినట్లు తెలిపారు.

## ఆందోల్ బస్టాండ్ దగ్గర
# ఆర్టీసీ బస్సులు ఆపాలి

- సంగారెడ్డి డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేసిన ప్రైవేట్ ఉద్యోగి హరి శంకర్
- అందోల్ గ్రామస్తులు ఆవేదన



**అందోల్ నవంబర్ 22 (సిరిన్యూస్) :**అందోల్ నియోజకవర్గం లో అందోల్ గ్రామంలో ఆర్టీసీ బస్సు ఆగడం లేదు పేరుకు పెద్ద మండలం ఆందోల్ కానీ ఆర్టీసీ బస్సులు మాత్రం అందోల్ బస్టాండ్ దగ్గర ఆగడం లేదు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే బస్సు ఆపడం లేదని అందోల్ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందోల్ లో స్టేజి ఉన్న బస్సులు ఆపడం లేదని ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదులు చేస్తున్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సొంత ఇలాకాల్లోనే ఈ పరిస్థితి నెలకొందని గ్రామ ప్రజలు అంటున్నారు. అందోల్ లో విద్యాలయాలు చాలా ఉన్నాయి ఇక్కడ ఉద్యోగులు వస్తూ పోతుంటారు కానీ వారికి బస్సులు ఆపడం లేదని ఉద్యోగులు కూడా వారి బాధలు వ్యక్తపరుస్తున్నారు. సంగారెడ్డి ,మెదక్ సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ హైదరాబాద్ వంటి డిపోలకు చెందిన బస్సు అందోల్ బస్సు స్టాండు వద్ద ఆపాలని గ్రామానికి చెందిన హరి శంకర్ ప్రైవేట్ ఉద్యోగి శనివారం సంగారెడ్డి డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశాడు

# ప్రారంభమైన అయ్యప్ప పడిపూజ



**తూప్రాన్ నవంబర్ 22 సిరి న్యూస్) :** తూప్రాన్ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం రోజు నుండి రంగా రంగా వైభవంగా ప్రారంభ మైన అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్ర మాలు ప్రారంభించారు కార్తీక మాసం నవంబర్ నెల నుండి జనవరి 14 తేదీ వరకు అయ్యప్ప స్వాముల దీక్ష కొనసాగు తుందని అయ్యప్ప గుడి నిర్వాహకులు బజారు రూపేష్ గురుస్వామి మాల ధారణ వివరాలను తెలిపారు వారి వారి ఇష్టాన్ని వీలును బట్టి 41 రోజు 101 రోజు 118 రోజులు ఈ విధంగా అయ్యప్ప స్వాములు దీక్ష కాలము ఉంటుంది అదే విధంగా రేపు అయ్యప్ప భక్తుడు కావేరి గారి వెంకట్ రెడ్డి మహా పడిపూజ కార్యక్రమం ఉంటుందని ఉదయం 5గంటల నుండి గణపతి హోమం గణపతి పూజ సుబ్రహ్మణ్యస్వామి అభిషేకం అయ్యప్ప స్వాముల మాలాధా రణ కార్యక్రమం కన్య స్వాముల మాల ధారణ కార్యక్రమాలు అయ్యప్ప స్వామి పడిపూజ అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని సుమారు 500 మంది అయ్యప్ప సాములు పాల్గొంటారని మహా పడిపూజ కార్యక్రమానికి చుట్టూ పక్కల గ్రామాల సివిల్ సాములు మహిళ మాతలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా వేల సంఖ్యలో వచ్చి మహా పడిపూజ కార్యక్రమంలో స్వామివారి పాటలు భజనలు కీర్తనలతో గుడి ప్రాంగణం స్వామి అయ్యప్ప శరణమ య్యప్ప భక్తి పాటలతో మైమర్చి స్వామివారి సేవలో పాల్గొంటారని రూపేష్ గురుస్వామి వెంకట్ గౌడ్ గురు స్వామి శీను గురుస్వామ సామల వెంకటేష్ గురు స్వామి శివ స్వామి ఆలయ పూజారులు తెలిపారు..

# నేడే ఇందిరమ్మ చీరాల పంపిణీ



**అందోల్ నవంబర్ 22 (సిరిన్యూస్) :** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భాగంగా పల్లెల్లో ప్రతిఫలం సయక సంఘాల సభ్యురాలు అయినటువంటి ఆడప డుచులందరికీ ఆదివారం పుట్టింటి సారె ఆత్మ గౌరవం పూడిన నాణ్యమైన అందరికీ నచ్చిన విధంగా చీరలు తయారు చేయడం జరిగిం దని మంత్రి ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశానుసా రంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి చేతులమీదుగా నియోజకవర్గ కేంద్రంలో ఆడ పడుచులు అందరూ విజ్ఞానతో సమయకూ లంగా ఈ కార్యక్రమానికి విచ్చేసి సారె చీర తీసుకోవాలని ఆయన అన్నారు. సంగుపేట లక్ష్మీదేవి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరవుతున్నారు. అందోల్ డివిజన్లోని అందోల్, వట్పల్లి, పుల్కల్, చౌటాకుర్, మండలాల్లో నుంచి పయం సహాయక సంఘాల సభ్యులను అందరూ వచ్చి మండలాల్లో ఉన్న పార్టీ నాయకుల బాధ్యత వహించి నిర్వహిస్తూనే కార్యక్రమానికి విజయ వంతం చేయవలసిందిగా మంత్రి దామోదర్ రాజనర్సింహ కోరారు.

# అప్పులు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య



**నార్సింగి, నవంబర్ 23 (సిరి న్యూస్) :** చేసిన అప్పులను సమయానికి తీర్చలేక పోయాను అన్న వ్యధ తో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి పట్టణ నివాసి ఎర్రముల మధు (40) తండ్రి కిషన్, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మధు కు భార్య, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. గత 3 నెలల క్రితం ఇంటి మరమ్మతు, వ్యవసాయ పనుల కోసం తెలిసిన వారి వద్ద అప్పు తీసుకుని అనుకున్న సమయానికి తిరిగి చెల్లించ లేకపోయాడు. ఇదే విషయమై మధు బాధపడుతూ ఉంటే భార్య శ్యామల పిల్లలు సముదాయించారు. ఇదిలా ఉండగా శుక్రవారం మధు భార్య, పిల్లలు వడ్లు కాంటా వేయడానికి వెళ్లగా మధు ఇంటికి వెళ్లి వస్తాను అని వారితో చెప్పి సాయంత్రం 6 గం లకు వెళ్ళాడు. అనంతరం 7 గం ప్రాంతంలో శ్యామల, చిన్న కొడుకు ఇంటికి వెళ్లి చూడగా మధు వంట గది దూలానికి తాడుతో ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు. చుట్టు పక్కల వారి సహాయం తో కిందకి దించి పరిశీలించగా మధు అప్పటికే మృతి చెందాడు. కులస్థుల సహాయం తో మృతదే హాన్ని రామాయంపేట కమ్యూనిటీ ఆసుప త్రికి కి తరలించారు. మృతుని భార్య శ్యామల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

# మెదక్ జిల్లా కలెక్టర్ బదిలీ..?

**మెదక్ ప్రతినిధి:నవంబర్ 23(సిరి న్యూస్) :** మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బదిలీ అవుతున్నట్లు సచివాలయ వర్గాల ద్వారా తెలిసిన అత్యంత విశ్వస నీయం సమాచారం.ఇటీవలి కాలంలో జిల్లా కలెక్టర్ కు రాజకీయ ఒత్తిడి లు ఎక్కు వయ్యాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. సౌమ్యుడి గా తన పని తాను చేసుకుంటూ జిల్లా లో కలెక్టర్ రాహుల్ రాజ్ తనదైన ముద్ర వేసుకుంటున్నారు. ప్రదానంగా విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి ప్రక్షాళన చేయడంలో సక్సెస్ ఫుల్ కలెక్టర్ గా పేరు తెచ్చుకున్నారు.రాజకీయ కోణంలోనే కలెక్టర్ బదిలీ అవుతున్నారానే చర్చ జోరుగా సాగుతుంది. ఒక వేళ కలెక్టర్ బదిలీ అయితే అయన స్థానంలో ఓ మహిళా ఐఏఎస్ జిల్లా కలెక్టర్ గా వస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం.

## గ్రామీణ వికాస్ బ్యాంక్–పోస్టు ఆఫీస్
# పక్క భవనం సమస్యపై వినతి




**హత్నూర, నవంబర్ 22,(సిరి న్యూస్) :** హత్నూర మండలం సిరిపురం గ్రామ ప్రజలు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్, పోస్టాఫీస్ పక్కన ఉన్న భవనం సంబంధిత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు శనివారం ముందుకొచ్చారు. ఈ మేరకు వారు మెదక్ కలెక్టరేట్ భవనంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావును కలిసి, సమస్యలపై వివరాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. గ్రామ ప్రజలు తెలిపారు గ్రామీణ వికాస్ బ్యాంక్ , పోస్ట్ ఆఫీసు పక్కన ఉన్న భవనం ప్రస్తుతం ప్రజలకు అసౌకర్యాలు కలిగించే పరిస్థి తిలో ఉందని, బ్యాంకు - పోస్టల్ సేవలను వినియోగించుకునే వృద్ధులు, మహిళలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. భవన నిర్మాణం, పరిరక్షణ, సదుపాయాలు మెరు గుపరచాలన్నది అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాడ్లాస్ మల్లేశ్ గౌడ్, సిరిపురం మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్, అజ్జమర్రి మాజీ సర్పంచ్ నగేశ్ యాదవ్, బిజెపి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, గాజుల రాజు, శక్తి కేంద్రం ఇంచార్జ్ సారా శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటా మని ఎంపీ రఘునందన్ రావు హామీ ఇచ్చినట్లు గ్రామ నాయకులు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ జాగృతి పోటీ



**మనోహరాబాద్, నవంబర్ 22. సిరి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ జాగృతి నుండి అధిక సంఖ్యలో అభ్యర్థులు పోటీ చేసి గెలుపొం దాలని ఆశావాహులకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సూచించారు. శనివారం మండలంలోని కాళ్లకల్ గ్రామానికి చెందిన యువ నాయకుడు రమేష్ ముదిరాజ్ తో పాటు దాదాపు 30 మందికి పైగా యువకులు జూబ్లీహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో కవిత సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వీరికి కవిత సాధారంగా ఆహ్వానించి కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. పార్టీలో చేరిన వారినీ ఉద్దేశించి కవిత మాట్లాడుతూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ జాగృతి సత్తా చాటాలని ఆమె వారికి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మోసం చేసిందని ఆమె మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని ఇందుకుగాను ప్రజలకు ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై క్లుప్తంగా వివరించాలని ఆమె వారికి సూచించారు. ఎన్నికల సందర్భంగా ప్రతి జిల్లాలో జాగృతి బలోపేతానికి పర్యటిస్తా మని ఆమె తెలిపారని రమేష్ అన్నారు.

# 217 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

- **పోలీసులు, ఎన్ పోర్స్ మెంట్ అధికారుల జాయింట్ ఆపరేషన్**



**పటాన్ చెరు, నవంబర్ 22 (సిరి న్యూస్) :** అక్రమంగా తరలిస్తున్న 217 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పౌర సరఫరా శాఖ విజిలెన్స్ అధికారులు, స్థానిక పోలీసులు జాయింట్ ఆపరేషన్ లో శనివారం ఉదయం పట్టుకున్నారు. ఉదయం 06.30 గం!!లకు ముత్తంగి ఓ ఆర్ ఆర్ టోల్ గేట్ వద్ద, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ టీమ్ II, ఆర్సి పురం సంయుక్తంగా చేసిన వాహనాల తనిఖీ లో గుజరాత్ కి చెందిన (లారీ నెంబర్ GJ21 Y 9869) గల దానిలో పీ డీ ఎస్ రైస్ లభించింది. ఈ లారీ లో 450 పి డీ ఎస్ రైస్ బాగ్ లను తూకం వేయగా 217 క్వింటాల్ గా బరువు వచ్చినది. ఈ విషయం లో పటాన్ చెరు సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ అనూప్ దేవానంద్ ఫిర్యాదు మేరకు వైద్యనాథ్ (పీ డీ ఎస్ రైస్ ఓనర్), బంగా ఆషిక్ (లారీ ఓనర్), ఇమ్రాన్ ఖాన్ (లారీ డ్రైవరు) ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించినట్లు పోలిసులు తెలిపారు. ఈ పీ డీ ఎస్ రైస్ హైదరాబాద్ నుండి అహ్మదాబాద్, గుజరాత్ కి అక్రమంగా రవాణా చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# రసాయన శాస్త్రంలో అదుర్తి సూర్యకుమారికి పీహెచ్‌డీ




**పటాన్ చెరు, నవంబర్ 22 (సిరి న్యూస్)** :హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని అదుర్తి సూర్యకుమారి డాక్టరేట్‌కు అర్హత సాధించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చితలూరి సుధాకర్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. పైనారో పైరజోల్స్, ట్రయాజోల్ పొందుపరచిన బెంజోక్సాజోల్ ఆక్సాజోల్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, లక్షణం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. తేలికపాటి పరిస్థితులలో పునర్వినియోగించ దగిన పాలీస్టైరిన్ పారా టోలుయెన్ సల్ఫోనిక్ యాసిడ్ ఉత్ప్రేరకాన్ని ఉపయోగించి పైరానో, స్పిరో పైరజోల్ ల కోసం సమర్థవంతమైన సింథటిక్ పద్ధతులను అభివృద్ధి చేయడంపై ఆమె దృష్టి పెట్టినట్టు వివరించారు. ఈ వినూత్న పర్యావరణ అనుకూల రసాయన (గ్రీన్ కెమిస్ట్రీ) విధానం సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే వేగవంతమైన ప్రతిచర్యలు, అధిక దిగుబడి, పర్యావరణ స్థిరత్వాన్ని అందిస్తుందన్నారు. డాక్టర్ సూర్యకుమారి పరిశోధన తరువాతి దశలో, ఆమె క్లిక్ కెమిస్ట్రీని ఉపయోగించి నూతన ట్రయాజోల్ ఆధారిత బెంజోక్సాజోల్, ఆక్సాజోల్ ఉత్పన్నాల శ్రేణిని రూపొందించి సంశ్లేషణ చేసి, వాటి క్యాన్సర్ నిరోధక సామర్థ్యాన్ని అంచనా వేసినట్టు వివరించారు. అనేక సమ్మేళనాలు మానవ క్యాన్సర్ కణ తంతువులకు వ్యతిరేకంగా గణనీయమైన కార్యాచరణను ప్రదర్శించాయన్నారు. ఇది కొత్త క్యాన్సర్ నిరోధక ఏజెంట్ల అభివృద్ధికి ఆశాజనకమైన పరిధిని సూచిస్తోందని తెలిపారు. ఆమె పరిశోధనలు గ్రీన్ కెమిస్ట్రీ, ఔషధ కెమిస్ట్రీ.. రెండింటికీ గణనీయంగా దోహదపడతాయని అభిలషిస్తున్నారు. డాక్టర్ సూర్యకుమారి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించినట్టు పేర్కొన్నారు.




# పెద్ద కంజర్ల భూముల పై విచారణ జరిపించాలి

## ▪ సీపీఎం డిమాండ్

**పటాన్ చెరు, నవంబర్ 22 (సిరి న్యూస్)**: పటాన్ చెరు మండలం పరిధిలోని పెద్ద కంజర్ల గ్రామంలో అన్యాక్రాంతం అవుతున్న భూముల పైన సమగ్ర విచారణ జరిపించాలని, సీ పీ ఎం పార్టీ డిమాండ్ చేసింది. ప్రభుత్వం ఆ భూములను స్వాధీనం చేసుకుని గ్రామస్తులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ పటాన్ చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఇండ్ల స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఇంద్రేశం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, కమిషనర్ కి ఒక మెమోరండం కూడా సమర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ... పెద్ద కంజర్ల గ్రామంలో



120,121,125 సర్వే నెంబర్లలో గత 2022 లో రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 240 ఎకరాల భూములను పరిశ్రమల ఏర్పాటు ట్రక్ టెర్మినల్స్ పేరుతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం భూములను సేకరించిందని అన్నారు. కానీ జిల్లా అధికార యంత్రాంగం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టినప్పుడు గ్రామస్తులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీని ఇచ్చారని, ఆ హామీని ప్రస్తుతం జిల్లా అధికారులు తుంగలో తొక్కారని అన్నారు. పెద్ద కంజర్ల గ్రామంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్న జిల్లా రెవెన్యూ యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నదని అన్నారు. అరబిందో తత్వ, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, ఫామ్ హౌస్ యాజమాన్యాలు చెరువు శిఖం భూములను ఆక్రమించి యదేచ్ఛగా వ్యాపారం చేసుకుంటున్నారని అన్నారు. లక్షల గజాల రూపంలో సర్వేనెంబర్ 121 లో ప్రభుత్వ భూమి ఏ విధంగా రిజిస్ట్రేషన్ అవుతుందని అన్నారు. పేదవాళ్లు ఇళ్ల స్థలాల కోసం ఒక గజం స్థలాన్ని ఆక్రమించుకుంటే ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, 20, 30 ఎకరాలు అక్రమంగా ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్ చేస్తున్న అధికారులను, ఏం చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రెవెన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల తో చేతులు కలిపి పెద్ద కంజర్ల గ్రామంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. పెద్ద కంజర్ల గ్రామ భూభాగోతం పైన సమగ్రమైన విచారణ జరిపించి, భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. అందు కోసం పెద్ద కంజర్ల గ్రామంలో కుటుంబాలు పెరిగాయని, ఇళ్ల స్థలాల డిమాండు మరింత పెరిగిందని అన్నారు. అందుకోసం పెద్దకం జిల్లా గ్రామంలో అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని జిల్లా అధికార యంత్రం గాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగయ్య, ముత్యాలు, నాగభూషణం, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొన్నారు.

# క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే జీఎంఆర్




**పటాన్ చెరు, నవంబర్ 22 (సిరి న్యూస్)** : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన మండల విద్యార్థులను పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అభినందించారు. పటాన్ చెరు మండలం నందిగామ గ్రామానికి చెందిన వీరారెడ్డి కూతురు పట్లోళ్ల ఆర్యన్ రెడ్డి, తీర్థ అనే విద్యార్థులు ఇటీవల వికారాబాద్ లో జరిగిన అండర్ 14 రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ సెలక్షన్స్ లో పాల్గొని ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం పటాన్ చేరు శాసన సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు సిఐ వినాయక్ రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కేతకి సంగమేశ్వర ఆలయంలో రద్దయిన 500 నోట్లు ప్రత్యక్షం



**జహీరాబాద్ నవంబర్ 22 (సిరి న్యూస్)** : ఆలయ హుండీలో రద్దయిన పాత నోట్లు ఇంకా దర్శనమిస్తూనే ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా ఝురాసంగం కేతకి సంగమేశ్వర ఆలయంలో చేపట్టిన హుండీ లెక్కింపులో మరోమారు రద్దయిన ఐదు వందలు, వెయ్యి రూపాయల పాత నోట్లు కనిపించాయి. ఆలయ ప్రాంగణంలో హుండీ లెక్కిస్తుండగా 11,500 విలువైన ఐదు వందలు, మూడు వెయ్యి నోట్లను భక్తులు కానుకల రూపంలో హుండీలో వేశారు. పాత నోట్లను మార్చుకునేందుకు ప్రభుత్వం గడువు ఇచ్చిన మార్చుకొని వ్యక్తులు ఇంకా ఆలయాల్లో హుండీలో వేసి 'నీవే మార్చుకో అన్నట్లు' దేవుడిపై భారం వేస్తున్నారు. కానుకల రూపంలో వచ్చిన పాత నోట్లను ఎలా మార్చుకోవాలో తెలియక దేవాదాయ శాఖ సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఉద్యోగ అవకాశాలు




**అందోల్ నవంబర్ 22 (సిరిన్యూస్)** : అందోల్ జోగిపేట మున్సిపల్ పట్టణంలో పారిశుద్ధ కార్మికులు పనిచేయుటకు కాంట్రాక్టు బేసిక్ పద్ధతిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జోగిపేట మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు స్థానిక అందోల్ జోగిపేట ప్రాంతాలకు చెందిన 18 సంవత్సరాల నుంచి పైబడి ఉన్న యువతి యువకులకు అవకాశాలు ఉన్నందున ఆసక్తి కలిగి ఉన్నవాళ్లు ఆఫీస్ సిబ్బందిని సంప్రదించి పథకం 28 11-2025 వరకు అవకాశం ఉన్నందున ఆఫీస్ సిబ్బందిని సంప్రదించి అప్లై చేసుకోగలరని తెలియపరుస్తున్నాం

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.